రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

ఫిబ్రవరి 4, 2014

# ఎ.ఎ.పి. – ఒక అబద్దాల కోరుల పార్టీ

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

నిన్న, ఆం ఆద్మీ పార్టీ (ఎ.ఎ.పి.) ఎం.ఎల్.ఎ. సాక్ష్యాదారాలు ప్రవేశ పెట్టకుండా నామీద, నరేంద్ర మోడీ మీద బాధ్యతారాహిత్యమైన కొన్ని ప్రకటనలు చేసి వివాదాన్ని సృష్టించాలని ప్రయత్నించినపుడు, ఆ ఆరోపణలను నేను త్రిప్పికొట్టాను. ఈ రోజు ఎ.ఎ.పి. సృష్టించిన ఆరోపణలను ముందుకు తీసుకెళ్లడములో భాగముగా నా ఇంటి ముందు నిరసన ప్రదర్శనకు దిగారు. ఎ.ఎ.పి. ఒక అబద్దాల కోరుల పార్టీ అని నేను నమ్ముతున్నాను. వారు మొదట అబద్ధాలను ప్రచారం చేస్తారు, ఆ తర్వాత అది నిజము అని నమ్మే ప్రయత్నం చేస్తారు.

ఇప్పుడు మదన్ లాల్ అనే ఎం.ఎల్.ఎ. చేసిన ప్రకటనలను గురించి ప్రస్తావిస్తాను.

- అటు నరేంద్ర మోడీకిగానీ, ఇటు నాకుగానీ మదన్ లాల్ అనే ఎం.ఎల్.ఎ. ఎవరో తెలియదు.
- తనను డిసెంబరు 7, 2013 నాడు టెలిఫోనులో ఒక ప్రతిపాదనతో సంప్రదించినట్టు దానికి సంబంధించి నన్ను కలవమన్నట్టు చెబుతున్నారు.
- ఆయనకి ఫోనుచేసిన మనిషి పేరు తెలియదు. ఆ ఫోను ఎక్కడి నుండి వచ్చిందో దాని నంబరు కూడా తెలియదు. అటువంటి ఫోను ఒకటి వచ్చి ఉంటే ఆ ఫోను చేసినవారి గుర్తులు తెలుసుకోవడానికి ఆయన ఫోను రికార్డులను కూడా పరిశీలించ లేదు.
- డిసెంబరు 7, 2013 నాటికి ఢిల్లీ ఎన్నికల ఫలితాలను ప్రకటించలేదు. అంటే మదన్ లాల్ అప్పటికి ఎం.ఎల్.ఎ. కాదు. అప్పటికి మదన్ లాల్ ఎం.ఎల్.ఎ. అవుతారనిగానీ లేక ఆ పార్టీకి అన్ని సీట్లు

వస్తాయనిగానీ ఢిల్లీలో ఎవరూ ఊహించలేదు. ఆయన ఎం.ఎల్.ఎ. గా ఎన్నుకోబడకముందు ఆయనను ఇటువంటి తప్పుడు పనికి ఎవరైనా ఎందుకు ఫోను చేస్తారు.

- అంతేగాకుండా, 10-12 రోజుల క్రితం గుజరాత్ నుండి వచ్చిన వ్యక్తి పెద్ద మొత్తములో లంచం ఇస్తామని చెబుతూ తనను సంప్రదించినట్టు చెప్పారు.
- తనను కలిసిన వ్యక్తి యొక్క పేరుగానీ, ఆయన పదవిగురించిగానీ, హోదాను గురించిగానీ తెలియదు.
- ఎవరైనా లంచం ఇస్తే తీసుకొని లంచం ఇచ్చే వారిపై నిఘా వేయాలని ఆయన పార్టీ ఇచ్చిన ఆదేశాన్ని ఆయన పాటించలేదు.
- ఆయన గత 10 రోజులుగా మౌనము వహించాలని ఎంచుకొన్నారు.
- ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్ ఈ విషయంపై మదన్ లాల్ పత్రికా సమావేశానికి గంటముందు ప్రకటన విడుదల చేసారు.

ఆయన చెబుతున్నది భూటకం అని తెలుస్తూనే ఉన్నది. నిజాలు వాటంతటవే కనబడుతున్నాయి. కానీ ఎ.ఎ.పి. మాత్ర అభాద్ధాలను ప్రచారం చేసి, అవే నిజాలనుకొని, అవి ఒక బూటకం, అబద్ధాలు అనేది తెలుస్తున్నప్పటికీ ప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది.

★★★★★